# విశ్వాస పరీక్ష

## Testing of Faith

**లేఖనభాగము: యాకోబు 1:1-12.**

A. **ఉపోద్ఘాతము**

గ్రహీతలకు దేవుని వాక్యము తెలుసని యాకోబు నమ్మాడు; తన పత్రికను ప్రారంభిస్తూ క్రైస్తవుల విశ్వాస పరీక్ష, సంతోషాలు, లాభాలు తెస్తుందని, అది న్యాయమని ఒప్పిస్తున్నాడు. గ్రహీతల విశ్వాసము దేవుని శాశ్వతమైన సజీవవాక్యము వినుటద్వారా వచ్చినది (రోమా 10:17; హెబ్రీ 4:2). క్రైస్తవుల హృదయములలో నివసిస్తున్న విశ్వాసము, దేవుడు తన వాక్యముద్వారా మనలను పుట్టించిన దగ్గర నుండి అభివృద్ధిచెందుట ప్రారంభించాలి. క్రైస్తవులు పరిపక్వత చెందిన ప్రజలుగా, (పరిపక్వత అనగా దేవుని ప్రణాళికను అర్థంచేసికొని, ఆయన కుమారత్వపు కార్యక్రమములోనికి రావటం), మన జీవితపు యౌవన స్థాయిలో దేవుని కొరకు ఆత్మీయముగా చనిపోయినవారమని అర్థంచేసికొనవలెను. దేవుని కృప, మరియు యేసు బలినందు విశ్వాసముంచి మారుమనస్సు పొందుట ద్వారా, క్రైస్తవులు తిరిగి జన్మించారు. మనమిప్పుడు, ఇప్పుడు కూడ నూతనజన్మ మరియు విశ్వాసముద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధనందలి విశ్వాసముపై ఆధారపడి దేవునిద్వారా పుట్టాము (రోమా 5:1, 15-17; 1 పేతురు 1:23; యాకోబు 1:18).

క్రైస్తవులు దేవుని నూతన నిబంధననుగూర్చి యెరిగినవారు. మనం మారుమనస్సు పొందినప్పుడు ఈ నిబంధననందు విశ్వాసముంచుటకు నిర్ణయించుకొన్నాము (లూకా 5:32). ఈ నిబంధన ద్వారా మనం పొందిన మొదటి ఆశీర్వాదం మన గత పాపములకు క్షమాపణ (అపొ. కార్య. 2:38; 16:30-33; హెబ్రీ 8:10-12). మనము నూతనజన్మ పొందు క్రమములో మొదటి భాగం, మన జీవితాలలో విశ్వాసం ప్రభావం చూపించాలని సూచిస్తుంది (1 పేతురు 1:8, 9). దేవుని వాక్యము (క్రొత్తనిబంధన) నుండి క్రైస్తవులు ఆయన రాజ్యమునుగూర్చి మరియు యేసుక్రీస్తు భూమిమీద ఉండగా బోధించి బయలుపరిచిన జీవిత విలువలను గూర్చి వింటారు (లూకా 4:18, 19, 43). యేసు "అనేకమంది కుమారులను మహిమకు తెచ్చుటకు" దేవుని రాజ్యము యొక్క నిర్దిష్ట సూత్రముల నియమ ములను ఇచ్చినాడు (హెబ్రీ. 2:10). ఒక సంఘసభ్యుడు అదే సమయములో దేవుని రాజ్యపౌరుడుకూడ అవుతాడు (ఫిలిప్పీ. 3:20). యేసుయొక్క జీవిత విలువలే, ఆయన రాజ్యముయొక్క సంస్కృతి (లూకా 17:20, 21; కొలొస్స. 1:27). క్రీస్తు జీవించి బోధించిన జీవితం, మన ఆత్మల రక్షణ కొరకు ప్రతి రాజ్య పౌరుని యొక్క గురియైయుండాలి (1 పేతురు 1:8, 9). సంఘములోని ప్రతివ్యక్తిగత సభ్యునికొరకు క్రీస్తు జీవితం నియమాన్ని బయలుపరిచినది. అదే నియమం మనం దేవుని పిల్లలుగా ఎదగటానికి స్వాతంత్ర్యమును ఇస్తుంది (యాకోబు 1:25; 2:12; 2 కొరింథీ. 6:17, 18).

మనము నూతన జన్మలో మన విశ్వాసము మరియు మన విశ్వాసమునకు అధికముగా చేర్చబడిన అన్నివిషయాలు యాకోబు 1:2-4 ప్రకారము పరీక్షింపబడతాయి. మనము దేవుని వాక్యమునుండి ఎన్నో విషయాలు విన్నాము మరియు లోకము విశ్వాసముద్వారా అంగీకరించని అనేక విషయాలు మనమింకావింటున్నాము. కొంతమంది క్రైస్తవులు, యేసుక్రీస్తుద్వారా రెండవ రకానికి చెందిన నేలగా విభజింపబడ్డారు. వారు వారి మొదటి పరీక్షలో "పగుళ్ళలో నుండి జారిపోయిన వారు" (మత్తయి 13:5, 6, 20, 21). కొరింథీ క్రైస్తవులు కొందరు మారుమనస్సు పొంద వలెనని ప్రోత్సాహింపబడినారు (2 కొరింథీ. 7:8-11; యాకోబు 5:19, 20).

యేసు అనేకమంది కుమారులను మహిమకు తెచ్చుటకు మరల రాబోతున్నాడను సంగతి క్రైస్తవులు ఎరుగుదురు. మన సహజ అవసరతలైన "మెప్పు, మహిమ, మరియు ఘనత"ను ఇది తృప్తిపరుస్తుంది (1 పేతురు 1:7). దేవుడు సృష్టికి ముందుగా దేనినైతే నిర్ణయించాడో దానిని యేసు తిరిగి తప్పనిసరిగా ఆయన యొద్దకు తీసికొని వెళతాడు (దయచేసి ఎఫెసీ. 1:4-6; రోమా 8:28-30 చదవండి). మన ఈ విశ్వాసమే, మనం మరణించేవరకు నిరంతరం పరీక్షింపబడుతుంది. ఎందుకు? ఎందుకంటే, ఈ పరీక్ష ఓర్పును పుట్టిస్తుంది, ఓర్పు పరిపక్వమైన, న్యాయబుద్ధిగల క్రైస్తవులను వర్ధిల్లజేస్తుంది.

B. **పాఠము**

విశ్వాసమునకు హెబ్రీ గ్రంథకర్త నిర్వచనం: "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటియొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" హెబ్రీ 11:1. "నిజ స్వరూపము" (substance) అను మాటకు గ్రీకు తర్జుమా "hupostatsis" ఇది రెండు మాటలతో రూపొందించబడినది: hupo = under & stasis = standing దీని అర్థం, నిచ్చయముగా (being confident) నుండుట లేక దేనినైనా రూఢిపరచుట. "రుజువు" గ్రీకు "elegmos" అను మాట నుండి తర్జుమా చేయబడినది. ఇది "రుజువుపరచుట, రుజువు, పరీక్షను" తెలుపు తుంది. దయచేసి ఈ నిర్వచనములో "నిరీక్షణ" అను మాటను గమనించండి. నిరీక్షణ అనుమాట మన అందరకు సంబంధించిన మాట. మనం గుర్తుంచుకొనక ముందు, ఏదోఒకదాని కొరకు నిరీక్షిస్తూ ఉంటాము. నిరీక్షణ మన ఊహా శక్తిని కోరుతుంది (endowment of imagination).

అదిలా పనిజేస్తుంది: యాకోబు 1:9 లాంటి లేఖనాన్ని "దీనుడైన సహోదరుడు తనకు తలిగిన ఉన్నత దశ" యందు అతిశయింపవలెను అని క్రైస్తవులు చదువు తారు. తిరిగి జన్మించిన వ్యక్తి యొక్క "ఉన్నతదశ" ఏమైయుందో పూర్తి అర్థాన్ని పొందుటకు మనం ఇతర లేఖనాలను అన్వేషించవచ్చును (యోహాను 1:12, 13). భూమిమీద యేసును ఆయన జీవితమును మన జీవితనియమముగా తీసికొను ప్రజలను గూర్చి యోహాను మాట్లాడుతున్నాడు; "దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను." ఇప్పుడిది నిజమేనేమో మనం నిర్ణయించవలెను. మరెక్కువ బైబిలు ధ్యానం చేయుటద్వారా మనం దీనిని సరిచూచుకోవాలి (1 యోహాను 3:1-3). మనలో ఇది సత్యమని నిర్ణయించువారికి, మన దేవుడిచ్చిన ఊహాశక్తి "లోపల ఉబుకుతుంది." మనం నమ్మినదానితో మనంపోల్చుకొనుటకు ఇది మనకు సహాయపడుతుంది. మనం నిజంగా దేవుని పిల్లలులాగా ఊహించ వచ్చును. ఈ ఊహాదృశ్యం మన విశ్వాసం అవుతుంది. మనకివ్వబడిన స్థితిలో మనం నిరీక్షించుదానిని పొందుటకు మనము తరచు ఎదురుచూస్తాము కాబట్టి దానిని చేయగలమని మనకు తెలుసు.

మనలను మనం ఇలా అడుగుకొనవచ్చును: "దేవుడు నాకిది సంభవించేలా చేయగలడని నేను నమ్ముతున్నానా?" అబ్రాహాము విశ్వసించాడు, దేవుడు వాగ్దానము చేసినది అతనికి చేయగలిగాడు (రోమా 4:18-25). ఆవిధంగా, ఈ ప్రత్యేకమైన లేఖనమును అవగాహనతో చదివిన తరువాత, మనం అవగాహన చేసికొనిన సరైన సందర్భములోనే లేఖనములను చదివేలా జాగ్రత్త పడుతున్నామా అని మరెక్కువ రుజువు కొరకు ఇతర లేఖనాలను చూడవచ్చును. మనమిలా అడుగవచ్చును: "ఈ వాగ్దానములోనేను ఉన్నానా?" కొందరిలా చెప్పవచ్చును, "ఇది సత్యమని బాగానే ధ్వనిస్తుంది, అది సత్యమైనప్పటికి; దేవుడది నాకు చేస్తాడో చేయడో అని అనుమానంగా ఉంది." అయితే, క్రైస్తవులైనవారందరు అది "సత్యమని" మరియు మనలో ప్రతి ఒక్కరము దానిలో ఉన్నామని నిర్ణయించు కోవాలి (యోహాను 1:17). "ఆయన (దేవుడు) ఉన్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు" మనం నమ్మాలి (హెబ్రీ 11:6). మనము శ్రద్ధగా దేవుని వెదకుటకు నిర్ణయించుకొన్నప్పుడే మనలో స్వయంగా విశ్వాసం ప్రారంభమవుతుంది. రక్షించే మన విశ్వాసం మన నిరీక్షణకు అనుగుణంగా మన ప్రవర్తనను వృద్ధిచేస్తుంది (యాకోబు 2:17). క్రీస్తునందు (కనిపించని వాటియందు) మన ప్రస్తుత జీవితాలలో, విశ్వాసం ఆత్మసంబంధమైన మూల విషయాలను తీసికొని వస్తుంది. లేఖన ములలో మనము చదివే నిరీక్షణను గూర్చి మనము ధైర్యముగా ఉంటాము, దాని యొక్క వాస్తవికతను మనము ప్రతిదినము అనుభవిస్తాము. అది వాస్తవం. క్రైస్తవులు విధేయత చూపుటకు వాస్తవంగా తగినంత విశ్వాసం కలిగి ఉండాలి (రోమా 1:5). మన యొక్క ఈ విశ్వాసమే పరీక్షింపబడుతుందని యాకోబు చెప్పాడు. పరీక్ష, చక్కగా పరీక్షింపబడితే, ఓర్పును పుట్టిస్తుంది. దేవుని పిల్లలు ఆయన నిత్యరాజ్యములో ఉండుటకు, విశ్వాస పరీక్ష దేవుని ప్రణాళిక యొక్క ప్రధానభాగమైయున్నదని మనము నిశ్చయించుకొనవచ్చును (1 పేతురు 1:7).

విశ్వాసమునకు ముందు కావలసినవాటిని దేవుని వాక్యమునుండి తెలిసికొనవలెను. మనం అర్థంచేసికొని, క్షేమకరమైనదని నమ్మినట్లయితే, లేక దేవుడిచ్చిన అవసరతలలో ఒకటి లేక ఎక్కువ అవసరతలను తృప్తిపరచుటకొరకు మనకు నిరీక్షణ యిస్తున్నట్లయితే, మనము ఆశించినట్లుగా, మన విశ్వాసం దానిపై ఉంచవచ్చును. అది మనఎన్నిక. దేవునివాక్యము నుండి మనమేమి నేర్చుకొన్నామో దానికి ఒక్కసారి మనలను మనం లోబరచుకొన్నట్లయితే, అప్పుడు మనము నిరీక్షించునది మన జీవితంలో భాగమవుతుంది (హెబ్రీ 11:1). మొదట ఈ సత్యమును (substance) మన మనస్సులలో నేర్చుకొంటాము. అది విశ్వాసమయిన తరువాత, మన హృదయ ములలో ఒక గుణమవుతుంది. మనము నిరీక్షించిన దానియొక్క నమ్మిక మన కార్యసాధనకు ఆసక్తి అవుతుంది. నేర్చుకొనుటలో క్రైస్తవులు ఎదుగుతారు; ఆవిధంగా, బలమైన విశ్వాసం వృద్ధిచెందుతుంది. ఎదుగుదలకు హద్దులుండవు (మత్తయి 31:31, 32). ఈ విధంగా క్రైస్తవులలో దేవుని రాజ్యము వృద్ధిచెందుతుంది. మన హృదయములలో, మనస్సులలో దేవుని వాక్యాన్ని అంతర్గతంచేస్తుండగా, మన ప్రవర్తన దేవుని నీతిని పుట్టిస్తుంది (రోమా 6:13). మానవులందరి కొరకు దేవుని నూతన నిబంధన యొక్క గురి ఇది (హెబ్రీ 8:10-12).

మన విశ్వాసములో నిరీక్షణయొక్క ముఖ్య విషయాలను గూర్చి ఇప్పుడు మన ఆలోచనను విస్తృత పరచుటకు, మనందరిలో దేవుడు విశ్వాసాన్ని ఉంచిన విధానములోనే మనం ఆలోచన చేద్దాము, మరియు మన ఇతర సామర్థ్యాలు క్రైస్తవుల దైనందిన జీవితాలను ప్రభావితం చేస్తాయి:

- అంతర/బాహ్య పురుషుని ఉద్దేశం: మనం రెండు విభిన్నమైన భాగాలుగా సృష్టింపబడ్డాము (ఆది. 2:7; ప్రసంగి 12:7; 2 కొరింథీ. 4:16).
- ఆదాము పాపము చేశాడు: కాబట్టి, మన ఇతర సామర్థ్యాలతో కలిసి మన మంచిచెడ్డల తెలివి, మనలను మనం పరీక్షించుకొనుటకు మానవ సామర్థ్యపు గుణమవుతుంది (ఆది. 3:22; 2 కొరింథీ. 13:5; హెబ్రీ 5:14). ప్రపంచములో ఏది మంచో, ఏది చెడో మనమెరిగి యుండవలెను. మన మనస్సులలో దానిని పరీక్షించి మన మనస్సాక్షితో దానిని చేర్చుటలో మనలను మనం నిందించుకోవటమో లేక క్షమించుకోవటమో చేస్తాము (రోమా 2:15).
- దేవుని వాక్యములో మానవులందరిని గూర్చి ముందుగా చెప్పబడిన సమాచారమును మనం వినవచ్చును. మన ప్రస్తుత పరిస్థితికి తగినదిగా, ఈ సమాచారాన్ని మనం అర్థం

చేసికొని, నమ్మి, విశ్వసించినప్పుడు, ఈ సత్యములను గూర్చిన విశ్వాసమును మన "ఆత్మలకు" అన్వయించుకొంటాము. ఇది మనం మన "ఆత్మలతో" మరియు ఇతరులతో పనిజేసే క్రొత్తపద్ధతి అవుతుంది. ఉదాహరణకు, నేను రెండు భాగాలుగా సృజింపబడ్డాను అను విశ్వాసం నాకుండుట వలన, నాకు వయస్సు మళ్ళుటను గూర్చి-జీవితం మరియు మరణాన్ని గూర్చి వేరువిధమైన వైఖరి ఉంటుంది.

- పరిపక్వత చెందిన ప్రజలందరు "మనమెవరం?" అను ప్రశ్నకు విశ్వాసాన్ని కలుపుకొను సామర్ధ్యాన్ని కలిగియున్నారు, అయితే ఇది మానవ ఎన్నిక. దేవుని వాక్యముతో కలిసి పోయిన క్రైస్తవ విశ్వాసము, మన "ఆత్మల" యొక్క నూతన సృష్టి (2 కొరింథీ. 5:17; హెబ్రీ. 4:2).
- మన "ఆత్మల" పునఃసృష్టి, మనం నీతిమంతులుగా తీర్చబడుటయే. మనం మరణించే వరకు ఇది మన ఆత్మీయ ఎదుగుదల కార్యక్రమము (ఎఫెసీ. 4:20-24).
- నీతిమంతులుగా తీర్చబడుట అనునది, ప్రతి క్రైస్తవుని విశ్వాస పరీక్షను వ్యక్తిగతముగా కోరుతుంది. ఈ విధంగా, అబ్రాహాము "విశ్వాసము సంపూర్ణమయింది" (యాకోబు 2:22). అతడు పరీక్ష పాస్ అయిన తరువాత, అతని విశ్వాసము-అతను అప్పుడెవరు, ఇప్పుడెవరు-అని పోల్చుకొనుటకు ఆధారమయింది. "విశ్వాసముద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను బోధలో కూడ ఇది విశ్వాస స్వభావం అవుతుంది (యాకోబు 2:23).

యాకోబని పిలువబడు దేవుని దైవ పుస్తకములో మనము "దేవుని మనస్సును" వింటుండగా "యాకోబు ఆలోచనా సరళితో" మన ఆలోచనలు ఒకటిగా ముందుకు సాగుటకు సహాయ పడవచ్చును.

1:2-4: మన విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును, ఓర్పు తన క్రియను కొనసాగించినప్పుడు క్రైస్తవుడు పరిపక్వమైన మరియు సంపూర్ణమైన వ్యక్తి అవుతాడు. KJVలో "hupomone" అను గ్రీకు మాట ఓర్పు (patience) అని, NIVలో "perseverance" అని, NASBలో "endurance" అని తర్జుమా చేయబడినది. అది రెండు మాటల కలయిక, hupo = under మరియు meno = to abide.

1:5-8 సరైన ఉద్దేశముతో అడుడుగుట ద్వారా ఇక్కడ మరి ఇతరచోట్ల మనం దేవుని జ్ఞానాన్ని పొందవచ్చును.

1:9-11 క్రైస్తవులు భూమిమీద ఉండగా ఒక్కొక్కరుగా మన పాత్రలలో సాంఘిక సమానత్వాన్ని సంతోషముగా అనుభవించవచ్చును (గలతీ. 3:28; 1 పేతురు 3:5-7).

1:12 మన ఓర్పుయొక్క గురి; అభివృద్ధిచెందటం మరియు అభ్యాసాలు (శోధనలు) వృద్ధి చెందుతుండగా సంతోషించటం. ఎంతకాలం మన విశ్వాసం సంపూర్ణమవుతుందో అంతకాలం దేవుని కుమారుడు మనలో అభివృద్ధి చెందుతూఉంటాడు (హెబ్రీ 12:4-10). భూమిమీద మన జీవితకాలమంతటిలో ఈ వరుస ఎప్పటికి సంపూర్తికాదు (యాకోబు 3:2).

C. ఈ పుస్తకములో గ్రంథకర్త యొక్క శైలిని లేక ఆలోచనా సరళిని అనుసరించుటకు ఈ క్రింది అభ్యాసము ఇవ్వబడినది. దయచేసి క్రిందివ్వబడిన వాక్యాలకు సరిపోయే లేక వాటిని సూచించే వచనాల సంఖ్యను వేయండి.

1. గ్రంథకర్త మరియు గ్రహీతల యొక్క గుర్తింపు......................
2. శోధనలద్వారా పరీక్షింపబడిన క్రైస్తవ విశ్వాసము ఓర్పును అభివృద్ధి పరచాలి. ఓర్పు తన క్రియలను కొనసాగనిస్తుంది:
   - ఎ. పరిపక్వత (NIV) teleios అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయ బడినది. దీని అర్థం చివరి కొనను తాకుట.
   - బి. సంపూర్తి, సకలము; oholokleros, దృఢమైన/ఆరోగ్యకరమైన అని అర్థం. ప్రకృతి యొక్క అభివృద్ధి.
   - సి. తగినంత, కొదువలేని; leipo వెనుక విడిచి పెట్టని................
3. ఒకవేళ మనం ముందునకు కొనసాగు అభ్యాసముకొరకు జ్ఞానం (sophia) అవసరమై యుంటె, దేవుని అడుగుటకు మనం ఆహ్వానించబడుతున్నాము. ఆయన పైనుండి తన జ్ఞానమును మనకిస్తాడు (యాకోబు 3:17 చూడు).
4. క్రైస్తవులందరు తర్ఫీతులో ఉన్నారు కాబట్టి సంఘములో సాంఘిక అంతస్తులు ఉండ కూడదు. ప్రతి సభ్యునిలో ఉన్న "ఓర్పు యొక్క క్రియ" సంఘములో అభిమానాన్ని చూపించదు. సందేహంలేకుండ అడుగు సభ్యులందరికి దేవుని జ్ఞానం సమానంగా లభ్యమవుతుంది..................
5. ముందునకు కొనసాగు అభ్యాసాలలో విజయవంతంగా పనికలిగియున్న క్రైస్తవుల కొరకైన జీవకిరీటం, దేవునియొక్క అభివృద్ధి కార్యక్రమము..................

**D. సంభాషించుటకు ప్రశ్నలు:**

1. ఈ పత్రిక యొక్క గ్రంథకర్త యాకోబుగా గుర్తింపబడ్డాడు, అయితే, ఏ యాకోబు? చూడు అపొ. కార్య. 1:13; 12:2; 15:13; 21:18; గలతీ. 1:19.

2. యాకోబు యూదా సంస్కృతి నేపద్యంగల క్రైస్తవులను సంబోధించాడని సూచించు రుజువులు ఈ పత్రిక నుండి ఇవ్వండి. దయచేసి చూడండి యాకోబు 1:1; 2:8-11, 20-26; 5:17, 18.

3. యాకోబు 1:2-8 చదివి క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి:

   ఎ. క్రైస్తవ విశ్వాసాన్ని పరీక్షించుటలో దేవుని యొక్క ఉద్దేశం ఏమైయున్నది?

   బి. ఖాళీని పూరించి, క్రింది ప్రశ్నకు జవాబివ్వండి: క్రైస్తవుల ప్రవర్తన యొక్క ...................... దాని క్రియను సంపూర్తి చేసినప్పుడు, వారినుండి ఏ ఫలితాలను దేవుడు కోరుకొన్నాడు?

   సి. క్రైస్తవులు శోధనలను ఎదుర్కొని జయించిన పిస్థితులలో “సంపూర్ణానందం” ఏమిటి?

4. జ్ఞానము యొక్క నిర్వచనాన్ని ఇమ్ము, ఏ సందర్భములో నీవు జ్ఞానముకొరకు దేవుని అడుగుతావు? సరైన విశ్వాసముతో అడిగితే నీవేమిపొందుతావు?

   ఎ). సందేహం లేకుండ జ్ఞానముకొరకు అడిగే క్రైస్తవులలో దేవుడు తప్పును కనుగొనడు అని ఆలోచించుట ఎందుకు న్యాయబద్ధమైనది?

   బి). జ్ఞానము కొరకు అడిగి, అతడు/ఆమె నా కోరిక తీరుతుందో లేదో అని సందేహపడు క్రైస్తవులను గూర్చి విశ్లేసించుము.

5. దయచేసి యాకోబు 1:9-11 చదువుము. ఈ లేఖనములో గమనించబడిన ఇద్దరు సంఘసభ్యులలో ఒక్కొక్కరి యొక్క గత పరిస్థితి ఏమిటి? మరో విధంగా, దేవునితో మరియు ఒకరితో ఒకరికి వారి సంబంధాలలో, వారు క్రైస్తవులు అయిన తరువాత ఒక్కొక్కరి సాంఘిక పరిస్థితి ఎలా ఉంది?

6. 1:9-11లో జ్ఞానముకొరకు దేవుని అడుగు సంబంధములో వారి పరిస్థితులు ఎలా ఏర్పాటు చేయబడినవి? మరోవిధంగా, 8 మరియు 9 వచనాల మధ్య యాకోబు అంశాన్ని మార్చాడా? కానట్లయితే, ఈ రెండు ఉద్దేశాలు ఎలా కలిసి పనిచేస్తాయి?

7. 3.వ. ప్రశ్న అభ్యాసములో ఒక ప్రత్యేక క్రైస్తవుడు దేవుని జ్ఞానము అక్కరలేదను కొన్నట్లయితే, అప్పుడు 5-11 వచనాలలో ఇచ్చిన ఆజ్ఞలను “దాటిపోవటం” వారికి సాధ్యమేనా? అలాంటి సందర్భములో పుస్తకములో యాకోబు చెప్పి నట్లుగా 12.వ. వచనం సంగ్రహమవుతుంది. 2-4 వచనాలను 12. వ. వచనముతో కలిపి చదివి, ప్రస్తుతం మన విశ్వాసపరీక్షను వివరించే వాక్యాన్ని వ్రాయుము.

8. మన ప్రస్తుత విశ్వాస పరీక్ష, మరియు ఇప్పుడు మరియు నిత్యత్వములో జీవకిరీటపు బహుమానము మధ్య సంబంధమును దయచేసి వివరించండి.